విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 04 జూన్ 2025 8 పేజీలు

డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణకై తిరుపతి ఎంపి డిమాండ్

సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రికి లేఖ

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి నగరంలోని ఎమ్మార్‌పల్లిలో ఏఆర్ కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడితే, నా దగ్గర విధులలో లేని వ్యక్తికి సంబందించిన వ్యవహారాన్ని నాకు అంటగట్టాలని చూడడం టీడీపీ దగాకోరుతనానికి నిదర్శనమని ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకప్పుడు తన దగ్గర గన్‌మ్యాన్‌గా పని చేసిన ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను, ఈ ఏడాది ఫిబ్రవరి 26న ప్రభుత్వానికి తిరిగి పంపానని గుర్తు చేశారు.డాక్టర్ గురుమూర్తి పేర్కొన్నారు. ఇవన్నీ తాను చెప్పడం కాదని, సంబంధిత రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి

2

మామిడి మద్దతు ధర.. టన్ను రూ.12 వేలుగా నిర్ణయం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : మామిడి రైతులు, మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం తోతాపురి మామిడికి మద్దతు ధర రూ.12 వేలుగా నిర్ణయించడం జరిగిందని, అంతకంటే తక్కువ కాకుండా మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యం, మామిడి మండి ర్యాంపుల వారు కొనుగోలు చేయాలని చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు సుమిత్ కుమార్, డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,ఎస్ వర్చువల్ విధానంలో పాల్గొనగా చిత్తూరు సమావేశ మందిరం నుండి చిత్తూరు జిల్లా కలెక్టర్, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, డాక్టర్ కె.మురళి మోహన్ తో కలసి ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని మామిడి రైతుల సంఘాల నాయకులు హాజరై రైతులు, మామిడి పరిశ్రమల యాజమాన్యంతో తోతాపురి మామిడికి మద్దతు ధర నిర్ణయం పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా చిత్తూరు తిరుపతి జిల్లాల కలెక్టర్లు మాట్లాడుతూ మామిడి రైతులు, మామిడి పరిశ్రమల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం తోతాపురి మామిడికి మద్దతు టన్ను ధర రూ.12 వేలుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అత్యధికంగా తోతాపురి మామిడి పంట ఎక్కువ గా రావడం జరుగుతుందని, తోతాపూరి మామిడికి గిట్టుబాటు ధరకు సంబంధించి మామిడి రైతులు,మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యంలకు ఉన్న సమస్యలు వారితో చర్చించడం జరిగింది అని తెలిపారు. పలుమార్లు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా తోతాపురి మామిడికి మద్దతు ధర రైతులకు కల్పించే విధంగా చూడాలని చెప్పారని, అలాగే గుజ్జు పరిశ్రమల యాజమాన్యం కూడా నష్టపోకుండా చూడాలని అన్నారని తిరుపతి జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె. మురళీమోహన్, గుజ్జు పరిశ్రమల యాజమాన్యం మాట్లాడుతూ తోతాపూరి మామిడి రకానికి గిట్టుబాటు ధర కల్పించే విషయంలో రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, రైతులతో పాటు ప్రాసెసింగ్ పరిశ్రమల వారు కూడా పరిశ్రమలు నిర్వహించేందుకు అనుగుణంగా ఇద్దరికీ సామరస్యంగా ఉంటుందని టన్ను కు రూ.12 వేలుగా జిల్లా కలెక్టర్ నిర్ణయించడం జరిగిందన్నారు. అటు యాజమాన్యం ఇటు మామిడి రైతులు ఇద్దరు బాగుండాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లా లో ఎక్కువ పరిశ్రమలు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కృషి చేస్తున్నారని తెలిపారు. తమిళనాడు ప్రభుత్వం తో కూడా మామిడి రైతులకు గిట్టుబాటు ధర గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రాసెసింగ్ కంపెనీలలో ఇప్పటికే ఎక్కువగా గుజ్జు నిల్వ ఉందని, మామిడి గుజ్జుకు డిమాండ్ తగ్గిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబందించిన ఉద్యాన శాఖ డిడిలు మధుసూదన్ రెడ్డి, దశరథ రామిరెడ్డి, రైతు సంఘు నాయకులు, మామిడి గుజ్జు పరిశ్రమల యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

అప్పలాయగుంటలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి : అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 06 నుండి 15వ తేదీ వరకు జరుగనున్నాయి. జూన్ 06వ తేదీ సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు నిర్వహించారు. ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయ మంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు శ్రీ సూర్యకుమారాచార్యులు, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.వాహన సేవల వివరాలు 07-06-2025 ధ్వజారోహణం - పెద్దశేష వాహనం 08-06-2025 చిన్నశేష వాహనం, హంస వాహనం09-06-2025సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం10-06-2025 కల్పవృక్ష వాహనం, శ్రీవారి ఆర్జిత కల్యాణోత్సవం, సర్వభూపాల వాహనం11-06-2025 మో హినీ అవతారం, గరుడ వాహనం12-06-2025 హనుమంత వాహనం, గజ వాహనం13-06-2025 సూర్యప్రభ వాహ నం, చంద్రప్రభ వాహనం14-06-2025రథోత్సవం, అశ్వవా హనం15-06-2025 చక్రస్నానం ధ్వజావరోహణంఆలయ విశిష్టత : సుమారు వేయి

2లో

సంతృప్తి స్థాయిలో అర్జీలకు పరిష్కారం

రీ ఓపెన్ కి తావు లేకుండా అధికారులు దృష్టి పెట్టాలి

పేదరికం లేని జిల్లాగా మార్చేందుకు పీ4 ని అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) అర్జీలు పరిష్కారంపై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఓ నరసింహులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని

2

డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణకై తిరుపతి ఎంపి డిమాండ్

(మొదటి పేజీ తరువాయి) అమిత్ షా కి లేఖ రాశారు.ప్రజలిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తించడం మినహా, తనకు ఇతర అంశాల గురించి తెలియదని తిరుపతి ఎంపీ స్పష్టం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, తిరుమలలో శాంతిభద్రతలు కొరవడ్డాయని, తగిన చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా గారికి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకూ పోరాడుతానని ఆయన హెచ్చరించారు. అలాగే తనపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు జాతీయ స్థాయిలోని అన్ని రకాల విచారణ సంస్థలతో దర్యాప్తు చేయించాలని కోరుతూ లేఖలు రాస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇలాంటి సంస్కారహీనమైన, తప్పుడు విధానాలతో తన మనోస్థైర్యాన్ని, పోరాట పటిమను దెబ్బతీయలేరని గుర్తించుకోవాలని ఆయన హితవు పలికారు.

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

(మొదటి పేజీ తరువాయి) ఏళ్లకు పైగా చారిత్రక ప్రసిద్ధి ఉన్న కార్వేటినగర ప్రభువుల పాలనలో శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి అప్పలాయగుంట ఆలయం ఉండినట్లు, తిరుమల, తిరుపతి, తిరుచానూరు ఆలయ ఉత్సవాలు, ఊరేగింపుల తరహాలో అప్పలాయగుంట ఆలయమునందు కూడా కార్వేటినగర ప్రభువులు ప్రధానపాత్ర పోషించి ఉత్సవాలు, ఊరేగింపులు నిర్వహించినట్లు శాసనాధారాలు తెలియజేస్తున్నాయి. స్థల పురాణం: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి నారాయణవనంలో ఆకాశరాజు కుమార్తె శ్రీ పద్మావతీ దేవిని వివాహం చేసుకుని తిరుమలలోని వకుళామాత ఆశ్రమానికి వెళుతూ మార్గమధ్యంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి వారి తపస్సును మెచ్చి, ఆయన కోరిక మేరకు ప్రసన్నుడై అక్కడ అభయ హస్తముతో వెలసినట్లు తెలియుచున్నది. ఈ ఆలయం తూర్పు ముఖముగా నిర్మింపబడి, గర్భాలయం నందు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి మూలమూర్తి చతుర్భుజుడై శంఖుచక్రాలు ధరించి, కటిహస్తం మరియు అభయహస్త ముద్రతో ప్రసన్నుడై ఉంటూ శ్రీదేవి, భూదేవి, చక్రత్తాళ్వారు, విష్వక్సేనులు, బాష్యకారుల ఉత్సవ విగ్రహాలు కలిగియున్నారు. గర్భాలయానికి నైరుతిమూలలో శ్రీపద్మావతి అమ్మవారి ఆలయము, వాయువ్యమూలలో శ్రీగోదాలక్ష్మీ అమ్మవారి ఆలయం స్వామి వారికి అభిముఖముగా గరుత్మంతుల వారి విగ్రహము వెలసియున్నది. ఆలయ వెలుపలి ప్రాకారానికి ఎదురుగా సుమారు 100 గజాల దూరంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఆలయం ఉన్నది.బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు, రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. జూన్ 10వ తేదీ సాయంత్రం 4.30 - 6.30 గంటల మధ్య స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. రూ.500/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక అప్పం బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దానసాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

సంతృప్తి స్థాయిలో అర్జీలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి) తెలిపారు. ప్రతి సోమవారం అన్ని మండల పరిధిలో, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జీదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలి అని అన్నారు. అర్జీదారులు వారి సమస్యకు పరిష్కారం కొరకు (పీజీఆర్ఎస్)కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావిధనంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను రిఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయంలోను శాఖల వారిగా వారికి ఇచ్చిన లక్ష్యానికి అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా 5లక్షల మొక్కలు నాటేల చూడాలి అని అన్నారు. ఎంపిడిఓలు శాంపిల్ కలెక్షన్ కి సంబందించి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పేదరికం లేని జిల్లాగా మార్చేందుకు పి4 కార్యక్రమాన్ని జిల్లాలో పగడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోస్మాండ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల తుఫాను సెంటరు వద్ద గల అల్లిమడుగు అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసినట్లు ఒకటవ పట్టణ సీఐ గోపి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మృతుని వయసు సుమారు 35 -40 ఏళ్ల మధ్య ఉండవచ్చున్నారు. ఇతడు నలుపు రంగు ఫుల్ టీ షర్టు, షార్ట్ వేసుకుని ఉన్నాడని... ఎడమ చెవికి ఒక కమ్మ ఉన్నదన్నారు. ఇతని ఆచూకీ తెలిసిన వారు వెంటనే 9440796762 లేదా 9866667857 ఫోన్ నంబరుకు తెలియచేయాలని సీఐ గోపి కోరారు.

టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి గల్ల పరీక్ష నిర్వహించాలి

విశాలాంధ్ర-సత్యవేడు: టిబి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి గల్ల పరీక్ష నిర్వహించాలని జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్ కోరారు. మంగళవారం సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో టిబి ముక్తభారత్ అభియాన్పై వంద రోజులు కార్యక్రమంపై ఆయన జిల్లా టిబి అధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా వైద్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చి అవగాహన కల్పించారు. మే 19న ప్రారంభమైన టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం ఆగస్టు 23 వరకు కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా అనుమానాస్పద టీబీ కేసులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పొగతాగే వారు, కోమార్బిడిటీ కండిషన్స్ ఉన్నవారు, గాలి వెలుతురు సక్రమంగా సోకని గృహ సముదాయములో ఉండే వారిని గుర్తించి గల్ల పరీక్షలు నిర్వహించాలని సూచించారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. గల్ల పరీక్షలో వ్యాధి నిర్ధారణ వారికి వెంటనే వైద్య చికిత్స అందించాలన్నారు. తదనంతరం వైద్యులు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పిలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు టిబి అంతం మనతోనే నినాదంతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసుకుప్పం ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, ఎస్టిఎల్ఎస్ బాలశివ, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మానవ సేవే మాధవ సేవ అని పసుపులేటి గోపాల్ కుటుంబ సభ్యులు అన్నారు. పసుపులేటి గోపాల్ 10వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం పాత బస్టాండు వద్ద ఆయన కుటుంబ సభ్యులు సుమారు 500మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పసుపులేటి గోపాల్ తనయులు పసుపులేటి రమేష్ మాట్లాడుతూ... ప్రతి యేటా తన తండ్రి వర్ధంతిని పురస్కరించుకుని పేదలకు అన్నదానం చేస్తున్నామన్నారు. ఇలా చేయడం వలన పేదల ఆకలి తీర్చామనే సంతృప్తి తమకు దక్కుతోందన్నారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదనే ఉద్దేశ్యంతో ఇలా చేస్తున్నామన్నారు. తన తండ్రి పసుపులేటి గోపాల్ చాలా ఉన్నత మనస్తత్వం కలిగిన వ్యక్తి అని ఈ సందర్భంగా రమేష్ గుర్తు చేసుకున్నారు. తన తండ్రి ఆశయాలను నెరవేర్చడమే తన కర్తవ్యమన్నారు. ఇకపై తన తండ్రి పేరుతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని పసుపులేటి రమేష్ ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి గోపాల్ కుటుంబ సభ్యులు ఆర్ముగం, గోకుల్, పురుషోత్తం పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ డ్ పరీక్షల్లో

ఎంజీఎం విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎన్టీఏ వారు సోమవారం విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్ డ్ పరీక్ష ఫలితాల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం జూనియర్ కళాశాల విద్యార్థిని గోరంట్ల చరిష్మా విశేష ప్రతిభ కనబరచింది. ఈ విద్యార్థిని జాతీయ స్థాయిలో 4,120వ ర్యాంకు సాధించింది. గోరంట్ల చరిష్మాను మంగళవారం ఎంజీఎం విద్యా సంస్థల డైరెక్టరు గుడ్లూరు మయూర్ సన్మానించారు. ఆ విద్యార్థినికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తమ కళాశాలలో నూతనంగా ఎంజీఎం ఫేన్ ప్రోగ్రాం (పర్ ఆల్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్) ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా గుడ్లూరు మయూర్ తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులను అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తామన్నారు. ఎంజీఎం కళాశాల అధ్యాపకుల కృషి, పట్టుదల, కొత్త విధానాలను ఎప్పటికప్పుడు అలవర్చుకోవడం, స్మార్ట్ బోర్డ్ నియమించుకోవడం, స్మార్ట్ పేపర్ కరెక్షన్ అలవర్చుకోవడం ద్వారా ఇలాంటి విజయాలు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం కళాశాల ఏవో మహదేవన్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో

మౌళిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ వసతి గృహాల్లో మౌళిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శి సి. ప్రవీణ్ కుమార్ కోరారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాళహస్తి తహసీల్దారు లక్ష్మీనారాయణకు వినతిపత్రం సమర్పించారు. విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. తాగునీటి సదుపాయం, గదులలో లైట్లు, ఫ్యాన్లు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన కోరారు. విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు, దోమతెరలు సకాలంలో అందించాలన్నారు. గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా హాస్టళ్లలో ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్, అటెండర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, నియోజకవర్గ కార్యదర్శి శివశంకర్, బోస్, సంతోష్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన ఆటో - విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రానికి కుత వేటు దూరంలో ఉన్న నీర్పాకోట గ్రామపంచాయతీ పరిధిలోని మైక్రో స్టేషన్ కాలనీ వద్ద మంగళవారం ఆటో డ్రైవర్ మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో స్తంభం నేలకొరిగింది. సంఘటన స్థలాన్ని ఏ.ఈ చలపతి పరిశీలించి యుద్ధప్రాతిపదికన పని చేయాలని ఆదేశించారు. గర్భవతులు ı,బాలింతలు, పురిటి బిడ్డలు విద్యుత్ లేక చీకటిలో గడపాల్సిన పరిస్థితి. విద్యుత్ శాఖ సిబ్బంది సమయస్ఫూర్తితో పనిచేసే విద్యుత్తు అందించే ఆస్కారం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వైఖరితో వ్యవహరిస్తున్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర –చౌడేపల్లి : బస్టాండ్ ప్రాంతంలో తృటిలో తప్పిన పెను ప్రమాదం, ఆర్టీసీ డ్రైవర్ చాకచక్యం తో ఆగిన ప్రమాదం. వివరాలు ఇలా ఉన్నాయి పుంగనూరు నుండి ఏ.పి.యస్. ఆర్టిసి బస్సు ప్రయాణికులతో తిరుపతి కి వెళ్తుంది.బస్సు చౌడేపల్లి స్టేజి లోకి రాగానే పలమనేరు వైపు నుండి పొడుగాటి వెదురు బొంగు లతో వస్తున్న బొలెరో వాహనం పైన కట్టిన వెదురు బొంగులు అమాంతం రెండు మూడు బస్సు కిటికీ లోనికి చొచ్చుకొని వెళ్ళాయి.ఐతే ఆ సమయం లో బస్సు వెనుక సీటులో గల ప్రయాణికులు అప్రమత్తం అయ్యారు,అలాగే ఆర్టీసీ డ్రైవర్ అప్రమత్తం అయ్యారు కాబట్టి ఎటువంటి ఇబ్బంది కలగలేదు.ఐతే పొడుగాటి వెదురు బొంగులను సదరు బొలెరో వాహనదారుడు ఎక్కడి నుండి తీసుకునివస్తున్నారో తెలియదు గాని బస్టాండ్ ప్రాంతం లో అరగంట ట్రాఫిక్ స్తంభించిపోయింది.

తుమ్మూరులో చౌక దుకాణాల ప్రారంభం

విశాలాంధ్ర–నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట లోని తుమ్మూరులో జరిగిన చౌక దుకాణాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సూళ్లూరు పేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, రేషన్ డీలర్ల బాధలను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చౌక దుకాణాలను పునః ప్రారంభించడం హర్షించదగిన విషయమని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్, పసల శ్రీనివాసులు (శ్రీనివాసులు, ఓం శక్తి), మరస రవి, వెంకటకృష్ణ, పెంచల మోహన్, వార్డు కౌన్సిలర్ చిన్న పెంచలయ్య, తాసిల్దార్ రాజేంద్ర, సివిల్ సప్లై అధికారి గోపిరెడ్డి, రేషన్ డీలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి



విశాలాంధ్ర–రేణిగుంట: రేణిగుంట మండలంలోని వేణుగోపాలపురం సమీపంలోని స్మశాన వాటిక వద్ద ముళ్ళ పొదలలో సుమారు 55 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయసు గల వ్యక్తి చెట్టుకొమ్మలకు ఉరేసుకొని చనిపోయాడు. అనుమానాస్పదమృత లేక వేరే ఇతర కారణాల వలన ఉరేసుకొని చనిపోయాడా అనే కోణంలో రేణిగుంట పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా పాసిం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–కోట: గూడూరు శాసనసభ్యుడు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు కోటలోని షాదీమందిర్ లో మంగళవారం టిడిపి నాయకులు తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్,జిల్లారైతు విభాగ కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు పాసిం సునీల్ కుమార్ అన్నారు. పేదల పక్షపాతిగా ఉంటూ వారికి ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించగల నాయకుడు మనకు శాసనసభ్యుడిగా మనకు రావడం ఎంతో గర్వకారణం అన్నారు.అనంతరం 400 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి,పలగాటి భాస్కర్ రెడ్డి,పలగాటి జితేంద్రకుమార్ రెడ్డి,ఎరటపల్లి శ్యాంసుందర్ రెడ్డి,ఎంపీటీసీలు షేక్ షంషుద్దీన్,దారా సురేష్,మర్రిపోలయ్య,కందల బాలకృష్ణ యాదవ్,చాపల శ్రీనివాసులు,మర్రి అనిల్,నౌషాద్,నాయబ్ రసూల్,తిరుమలశెట్టి కోటేశ్వరరావు,తల్లం శ్రీనివాసులు,మహిళా నాయకులు సద్దిపరెడ్డి పాలమ్మ,సుహాసిని, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించడానికే వైకాపా ధర్నాల డ్రామా

వైకాపా వెన్నుపోటు దినంపై పలమనేరు ఎమ్మెల్యే అమర్ ఘాటు విమర్శలు

విశాలాంధ్ర–పలమనేరు :కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైకాపా ధర్నాల డ్రామా ఆడుతోందని పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. నేడు వైకాపా నిర్వహించ తలపెట్టిన వెన్నుపోటు దినంపై ఆయన స్పందిస్తూ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... తొలి ఏడాది 10 శాతం హామీలను కూడా నెరవేర్చని జగన్ ప్రభుత్వం కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏడాదిలోపే 70 శాతం హామీలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. తల్లిని, చెల్లిని, బీసీలను, కార్మికులను, యువతను, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సామాజిక న్యాయానికి జగన్ వెన్నుపోటు పొడిచారన్నారు. అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డేనని.. అలాంటి వారే వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్టు ఉందన్నారు. వెన్నుపోటు గొడ్డలి వేటు అనేవి జగన్ రెడ్డి పేటెంట్ గా మారిపోయిందనీ విమర్శించారు. కూటమి పాలనలో ఏడాదిలోనే పింఛన్ల పెంపు, డీఎస్సీ నోటిఫికేషన్, దీపం సిలిండర్ల అమలు, గ్రామీణ రోడ్ల అభివృద్ధి, మత్స్యకారులకు ఉపాధి, అన్నా క్యాంటీన్లు ప్రారంభోత్సవం, చెత్త పన్ను రద్దు, రైతులకు బకాయిల విడుదల, కేంద్ర వాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరణ తో పాటు మరెన్నో కార్యక్రమాలను నిర్వహించిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. జగన్ సర్కార్ 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిందని , సంక్షేమం – అభివృద్ధి సమ పాలనలో చేస్తున్న నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. అరాచకాలు అప్పులతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైకాపా సర్కార్ నేడు అరచి గగ్గోలు పెట్టినా ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరన్నారు. ఇప్పటికైనా జగన్ అండ్ కో దుష్ప్రచారాలను మానుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హితవు పలికారు.

జూన్ 4ను ప్రజల విముక్తి దినంగా ప్రకటించాలి

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ :చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని జూన్ 4ను ప్రజలు సైకో పాలన నుంచి విముక్తి పొందిన రోజుగా ప్రకటించారు.ఈ సందర్భంగా తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ "రేపు కూటమి ప్రభుత్వం హ్యాపీ డే నిర్వహిస్తోంది. ఇదే నిజమైన ప్రజల సంతోష దినం" అని అన్నారు.వైసీపీ వెన్నుపోటు దినం అంటుండటం వెనుక ఎన్నో ప్రశ్నలు ఉన్నాయని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.హౌసింగ్, పెన్షన్ ఇవ్వక మోసం చేసింది ఎవరు? శివకుమార్ పార్టీని లాగేసుకోవడమే వెన్నుపోటుకాదా? బాబాయిని రాజకీయంగా చిత్తు చేసినందుకు వెన్నుపోటా? మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ వాగ్దానాల తుంగలో తొక్కితే అదేనా వెన్నుపోటు?" అంటూ నిలదీశారు.కూటమి ప్రభుత్వం హామీలకంటే ఎక్కువగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది.చెత్త పన్ను రద్దు, అన్న క్యాంటీన్ ప్రారంభం, రోడ్ల మరమ్మతులు పూర్తయ్యాయి. తల్లికి వందనం ఈ నెలలో ప్రారంభం. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు లభ్యం కానుంది అని వివరించారు.తుడాలో జరిగిన అవకతవకలపై స్టేట్ విజిలెన్స్ విచారణ జరుగుతోందని,పాత ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న అధికారుల పాత్ర బయటపడుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ కేసులో కానిస్టేబుల్ అరెస్టు కూడా గత పాలనకు నిదర్శనమన్నారు.ఈ సందర్భంగా రేపు చంద్రగిరిలో యోగ దే భారీగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రకటించారు.

తుడా చైర్మన్‌ని కలిసిన క్రెడాయ్ ప్రతినిధులు

విశాలాంధ్ర– తిరుపతి: తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని మంగళవారం తుడా కార్యాలయంలో క్రెడాయ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందజేసి దుస్సాలువులతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. తమ క్రెడాయ్ సభ్యులైన డాలర్స్ దివాకర్ రెడ్డి గారు తుడా చైర్మన్ గా నియమితు లవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి నగరం నెక్స్ట్ లెవెల్ కి వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి నగర అభివృద్ధిలో తుడా తో కలిసి క్రెడాయ్ కూడా పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ తిరుపతి చాప్టర్ చైర్మన్ గోపీనాథ్, అధ్యక్షులు రాంప్రసాదరావు, ఉపాధ్యక్షులు రాజేష్, కార్యదర్శి నరసింహారెడ్డి, ట్రెజరర్ హరికృష్ణ,సభ్యులు స్వరూప్, ప్రభాకర్, నీలేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఎన్‌సిసి శిక్షణకు

20 మంది క్యాడెట్లు ఎంపిక

వెరిటాస్ సైనిక స్కూల్లో ముగిసిన ఎన్ సి సి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ :జాతీయస్థాయిలో జరిగే ఎన్ సి సి శిక్షణ తరగతులకు 11 ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్నికల్) ఎన్‌సీసీ తిరుపతి గ్రూప్ ప్రధాన కార్యాలయాల ఆధ్వర్యంలో కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరం నుండి ఎన్.సి.సి గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దహియ ఆదేశాల మేరకు 20 మంది సీనియర్ వింగ్ ఎన్ సి సి క్యాడెట్ లను ఎంపిక చేసినట్లు గ్రూప్ కమాండెంట్ కెప్టెన్ రాజగోపాల్ జగదీష్ ఆత్రే తెలిపారు.రామచంద్రాపురం మండలంలోని సి.రామాపురం గ్రామంలోని వెరిటాస్ సైనిక స్కూల్ ఆవరణంలో 11ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్నికల్) ఎన్‌సీసీ తిరుపతి గ్రూప్ ప్రధాన కార్యాలయాల ఆధ్వర్యంలో కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10రోజుల పాటు ఎన్ సి సి శిక్షణ శిబిరంలో క్యాడెట్లకు యోగ,అగ్ని ప్రమాదాల నివారణ,చిత్రలేఖనం,ఆటల పోటీలు,ఆర్మీ,ఎయిర్వింగ్ లపై విద్యార్థులకు అత్యుత్తమైన శిక్షణ ఇచ్చామన్నారు.అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, ప్రతిభా పురస్కారాలను అందజేశామన్నారు. జాతీయ ఎన్‌సిసి ఉత్తమ ప్రతిభ కనిపించేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. రాష్ట్రంలోని తిరుపతి,నెల్లూరు, అన్నమయ్య,చిత్తూరు,కడప జిల్లా నుండి ఈ శిక్షణా శిబిరంలో 509మంది ఎన్ సి సి క్యాడెట్లకు పాల్గొన్నారని తెలిపారు.ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులకు వాయు సైనిక్, ఆర్మీ, నేవీ, విభాగాలలో ఉద్యోగాలు పొందేందుకు స్కిల్ డెవలప్మెంట్, పర్సనాలిటీ, స్పోకెన్ ఇంగ్లీష్ అంశాలపై అవగాహన కల్పించామన్నారు.శిక్షణ ముగింపు సందర్భంగా ఎన్సిసి క్యాడెట్లకు రవాణా భత్యాలను అందజేసి ఏఎన్‌ఓల ద్వారా సొంత స్థలాలకు సురక్షితంగా చేరుస్తామని ఎన్ సి సి క్యాంపు పర్యవేక్షణ కే.గుణశేఖర్, పి.సురేష్ కుమార్ లు తెలిపారు.శిక్షణలో పాల్గొన్న ప్రాజెక్టులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. జాతీయ ఎన్సిసి శిక్షణకు ఎంపికైన క్యాడెట్లకు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు విరాళం

విశాలాంధ్ర–తిరుపతి: టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి కి విరాళం డిడిని అందజేసిన దాత కర్ణాటక రాష్ట్రం మంగుళూరు కి చెందిన విద్యా రవిచంద్రన్ దాతను అదనపు ఈఓ వెంకయ్య చౌదరి అభినందించారు.

ఆషా డే సందర్భంగా ఆశా కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా దేను పురస్కరించుకొని మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆశా దేను పురస్కరించుకొని డాక్టర్ విజయ్ చందర్ ప్రసంగించడం జరిగినది, ఐదు సంవత్సరములు లోపల పిల్లలు అతిసార వ్యాధి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నివారణ క్రమంలో ఓఆర్ఎస్ జింక్ ప్రాముఖ్యత గురించి వివరించారు,మరియు నవజాత శిశువు సంరక్షణ అనుబంధ ఆహారము,వ్యాధి నిరోధక టీకాలు గురించి తీసుకోవాల్సిన చర్యలు గురించి క్షేత్రస్థాయిలో ఏ విధంగా తెలియజేయాలను అనే విషయం పైన వివరించడం జరిగినది . హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి మాట్లాడుతూ అర్హులైన దంపతుల నమోదు పీఎం జె జె బి వై మరియు పిఎం ఎస్ బి వై స్కీముల గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సిహెచ్ఓలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-తడ: మండల కేంద్రమైన తడకండ్రిగ బోడి లింగాలపాడు సర్కిల్ వద్ద మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. తడ ఎస్ఐ కొండప్ప నాయుడు సమాచారం మేరకు దొరవారిసత్రం మండలం ఉచ్చూరు గ్రామానికి చెందిన చిత్తూరు మునీంద్ర (25) ఎలక్ట్రీషన్ గా పనిచేసేవాడని సరిహద్దు ప్రాంతమైన ఆరంభాకానికి తన మోటార్ సైకిల్ పై వెళ్లి తిరిగి వస్తుండగా బోడి లింగాలపాడు సర్కిల్ వద్ద తిరుపతి నుండి చెన్నై వెళ్తున్న తమిళనాడు ఏసీ బస్సు ఎలాంటి సిగ్నల్ వేయకుండా అతివేగంగా బస్సును తిప్పడంతో మునీంద్ర మోటార్ సైకిల్ అదుపుతప్పి బస్సును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు పాలయ్యాడని వెంటనే స్థానికులు 108 వాహనం ద్వారా సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఎంపీడీఓ ను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర- పలమనేరు : రూరల్ మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో భాస్కర్ ను మర్యాదం ర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందచేసి కూటమి ప్రభుత్వం లో ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు అయ్యేలా కృషి చేయాలని కోరారు.ఎంపీడీఓ ను కలిసిన వారిలో రూరల్ మండలం అధ్యక్ష కార్యదర్శులు నాగరాజారెడ్డి, గణేష్, సీనియర్ నాయకులు జగదీ శ్వరనాయుడు, పెద్దబ్బ, స్వతంత్ర బాబు తో పాటు నాయకులు గిరి, మణి, బాబు తదితరులు ఉన్నారు.

రాష్ట్రాన్ని వెన్నుపోటు పొడిచిన ఘనత జగన్ రెడ్డి దే

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు:

ఈ రాష్ట్రాన్ని వెన్నుపోటు పొడిచిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది వైసిపి ప్రభుత్వం దేనిని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు వైసిపి ప్రభుత్వం చేపట్టనున్న వెన్నుపోటు దినం కార్యక్రమంపై ఆయన ఘాటుగా స్పందించారు మంగళవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు నమ్మి అధికారం అప్పగిస్తే 5 ఏళ్లలో ఈ రాష్ట్రానికి రాక్షస పాలన వెన్నుపోటు పాలన ఏ విధంగా ఉంటుందో రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి చూపించారని అలాంటి వ్యక్తి వెన్నుపోటు గురించి మాట్లాడడం ఏంటని సొంత చిన్నా న్నను గొడ్డలితో నరికి చంపడం వెన్నుపోటు కాదా ఎస్సీ ఎస్టీ బీసీల నిధులను నుంచి సొంత నాయకులకు పంచి పెట్టడం వెన్నుపోటు కాదా కరోనా సమయంలో మాస్క్ అడి గిన పాపానికి ఒక డాక్టర్ ను చిత్రహింసలు పెట్టి చావుకు కారణం అవడం వెన్నుపోటు కాదా కల్తీ మద్యంతో ఈ రాష్ట్ర ప్రజల ప్రాణాలతో చెలగాటాడటం వెన్నుపోటు కాదా రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటు పొడిచి సొంత పార్టీ పెట్టుకున్న ఘనత వెన్నుపోటు కాదా అని ఆయన అన్నారు రికార్డులు సృష్టించాలన్న తిరగరాయాలన్న ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించాలన్న అది చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ఆయన అన్నారు ఏ తప్పు చేయని మా నాయకుడు చంద్రబాబు నాయుడుని 52 రోజులు జైల్లో పెట్టించారని దాని ఫలితంగా ప్రజలు ఈ వైసీపీ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పి 11సీట్లకు పరిమితం చేశారని ఆయన అన్నారు గత ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని బీహార్ లాగా మారిస్తే మా నాయకుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 20047 కల్ల భారత దేశంలోనే అమరావతిని నెంబర్ వన్ రాజధానిగా మారుస్తారని ఇది తథ్యమని ఆయన అన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం లక్ష్యం:ఆర్టీసీ జోన్ చైర్మన్

విశాలాంధ్ర-కోట: ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ అన్నప్ రెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు కోటలోని ఆర్టీసీ బస్టాండ్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సరుకులు కల్పించాలని ఉద్దేశంతో వాకర్ డిపో కి 14 కొత్త బస్సులను మంజూరు చేయడం జరిగిందని ఆర్టీసీ నష్టాలను పూడ్చడం కోసం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ భరించి ఎలక్ట్రికల్ బస్సులు ఏర్పాటు చేయనుందని అందులో భాగంగా త్వరలో 2900బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యాలు పట్ల ప్రతివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్టీసీ అధికారులతో సమీక్షలు జరుపుతున్నారని వారికి ఎటువంటి సమస్యలు లేకుండా ఆర్టీసీ చర్యలు తీసుకుం టుందన్నారు. అలాగే కార్మికుల కొరతపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోవడం కూడా జరిగిందన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ శుభ్రత పై ఆర్టీసీ డిఎం పెంచలయ్యకు తగు చర్యలు తీసుకోమని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గిరిధర్ రెడ్డి,పనబాక కోటేశ్వరావు, చూపులు చంద్రారెడ్డి, అంబరీష,రమేష్ బాబు,పామంజి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు రాజకీయాలు జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అయిన వారికి ద్రోహం చేయడంలో, నమ్మకున్న వారికి సమూలంగా నాథనం చేయడం వంటి వెన్నుపోటు రాజకీయాలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికే సాధ్యమని టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు ఆరోపించారు. టీడీపీ బీసీ విభాగం నాయకులు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారదు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీపాలనలో ఎన్నడూ చూడలేని విధ్వంసక పాలన జరిగిందన్నారు. నికార్సైన అరాచకవాదిగాపేరు తెచ్చుకున్న జగన్మోహన్రెడ్డి ప్రజా తీర్పును వెనన్నుపోటు దినంగా చెప్పడం వారిని అవమానించినట్లేనన్నారు. జూన్ 4వ తేదీని ప్రజలు జగన్ విముక్త దినంగా సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజావేదికతో మొదలైన ఆయన విధ్వంసక పాలన అమరావతి రైతులను క్షోభపెట్టడంతో పాటు పారిశ్రామిక వేత్తలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లేల వరకు అరాచక పాలన సాగించారన్నారు. దళితులైన డాక్టర్ సుధాకర్, వరప్రసాద్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల నాగమ్మ తదితర వమరణాలకు కారణమైన వారిని ప్రోత్సహించిన ఘనత జగన్మోహన్రెడ్డికే దక్కిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిది రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దశరదాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమ సంఘం డైరెక్టర్ మిన్నల రవి, నాయకులు గాలి మురళినాయుడు, పేట బాలాజీరెడ్డి, మునిరాజాయాదవ్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్ తదితరులుపాల్గొన్నారు.

హంస వాహనంపై గోవిందుని అభయం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం రాత్రి స్వామివారు సరస్వతి దేవి అలంకారంలో హంస వాహనంపై భక్తులకు భయమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహన సేవ ప్రారంభమైంది. వాహనం ముందు వృషభాలు, అశ్వాలు, గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. వాహనసేవలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఎఫ్ ఏ అండ్ సిఏఓ బాలాజీ, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి పాల్గొన్నారు.

వెన్నుపోటు చరిత్ర జగన్‌దే

మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-నాయుడుపేట: వైసీపీ అధినేత జగన్.. తన బాబాయ్ హత్యకి గొడ్డలి పోటు పొడిచారు.. ఇప్పుడు వెన్నుపోటు దినం నిర్వహించడం విడ్డూరంగా ఉందని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.మంగళవారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేది వెన్ను పోటు దినం అనటానికి నీకు సిగ్గు లేదా? అంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. వెన్నుపోటుకు.. గొడ్డలి వేటుకు పేటెంట్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అభివర్ణించారు. నిన్ను కంటికి రెప్పలా పెంచిన మీ బాబాయి వైఎస్ వివేకానందరెడ్డికి వెన్నుపోటు పొడిచావంటూ వైఎస్ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ వెన్నుపోటుకు భయపడి నీ వద్దకు నీ తల్లి, చెల్లి సైతం రావడం లేదన్నారు. 85 శాతం ఇచ్చిన హామీలను తమ కూటమి ప్రభుత్వం ఏడాది లోపు నెరవేర్చిందని గుర్తు చేశారు. మీ ప్రభుత్వ హయాంలో మీరు ఇచ్చిన హామీలు కనీసం 15 శాతం కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు. సిగ్గు ఎగ్గు లేకుండా జూన్ 4వ తేదీ వెన్నుపోటు దినం చేస్తానని చెప్పడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు సిద్ధమా? అంటూ వైఎస్ జగన్‌కు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సవాల్ విసిరారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలపై మోయలేని భారం వేశావంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. 2025 వార్షిక బడ్జెట్‌లో రూ. 47 వేల కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. కానీ ఎస్టీ, ఎస్సీ నిధులు సైతం దారి మళ్లించిన వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. లిక్కర్ స్కామ్‌లోని నిందితులు బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ మధ్య జీవిస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ జగన్ చెప్పింది చేయడం వల్లే.. ఒకప్పుడు మంచి ఆఫీసర్లు సైతం జైలు పాలవుతున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌కు నైతిక విలువలు లేకుండా పోతున్నాయన్నారు. వైఎస్ జగన్ ముందు ఎటువంటి గ్యాంగ్‌లు పనికి రావని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై ఘాటుగా స్పందిస్తున్నారు డాక్టర్ సుధకర్ హత్య కేసు, దళితులు తీవ్ర అన్యాయం చేసిన వాడివి మా అధినేత తన చంద్రబాబు నాయుడు పై విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం , మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, పెళ్లకూరు తెదేపా మండల అధ్యక్షులు చెంచు కృష్ణయ్య, ఓజిలి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరూ శ్రీనివాసులు, అవధానం సుధీర్ రెడ్డి, పెసలా గంగా ప్రసాద్, పెళ్లకూరు తెదేపా నాయకులు మురళీ రెడ్డి,రాజేష్, దార్ల రాజేంద్ర, పోలేరమ్మ సుబ్బారావు, మస్తాన్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

బోయకొండలో భక్తుల సౌకర్యాలు పరివేక్షించిన ఈవో

విశాలాంధ్ర- చౌడేపల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రం,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రదేశ్ అటు కర్ణాటక,తమిళనాడు నుండి భక్తులు అధికంగా వచ్చారు,భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద, అమ్మ వారి పవిత్ర తీర్థము గత వారం నుండి మూలస్థానమ్మ వద్ద ఏర్పాటు చేయడం తో అధిక సంఖ్యలో తీర్థం బాటిళ్ళుఅమ్ముడు పోతున్నాయని, సిబ్బంది తెలియజేశారు.అక్కడ తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు,అమ్మవారి బలిపీఠము వద్ద జంతుబలులను,అక్కడ గల సౌకర్యాలను,అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి,వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై,సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు,కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ,ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు,కళ్యాణ కట్ట లో ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శినట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్యాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది,అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణం లో జేబుదొంగలున్నారని,తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు,ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా,ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రం లో సంప్రదించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆయన వెంట సూపరింటెండెంట్ రామనాథం,సుధాకర్ రెడ్డి,మణి తదితరులు ఉన్నారు.

కార్మికులకు న్యాయం జరిగేలా చూడండి

విశాలాంధ్ర - వెంకటగిరి : మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికు ల, వేతనాలపై విజయవాడ సెక్రటరీ ఆఫీస్ నందు, మంగళవారం మున్సిపల్ కార్మిక నాయకులతో చర్చలు , చర్చ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ప్రిన్సిపల్ సెక్రెటరీ , మరియు, 0 చర్చల్లో పాల్గొన్నారు, , ఈ చర్చ కార్యక్రమంలో వెంకటగిరి నుండి ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (అనుబంధం) రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి జున్నంత్రి నారాయణరాష్ట్రంలో ఇంజనీరింగ్ విభాగముల పని చేస్తున్న 3000 . వేలు మంది కార్మిక సమస్యలను, వివరించారు రాష్ట్రంలో కార్మికులు పడుతున్న ఇబ్బందులను, రాష్ట్రంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి , వాటర్ ఆపరేటర్ లు, మోటర్ ఆపరేటర్ లు, మోటార్ మెకానిక్ లు ఎలక్ట్రిసిటీ విభాగము, కంప్యూటర్ విభాగము , స్కిల్ , అన్ స్కిల్, సెమీస్కిల్ తదితర విభాగాలుగా పని చేస్తున్నటువంటి వారికి న్యాయం చేయాలి, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి . ఇంటి స్థలం ఇవ్వాలి , చనిపోయిన కార్మిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, వారాంతపు సెలవులు ఇవ్వాలి పండుగ సెలవులు ఇవ్వాలి ,2016 సంవత్సరంలో151 జీవో ప్రకారం 9 నెలలు బకాయి వెంటనే ఇవ్వాలి .బకాయిలు కూడా కార్మిక ఖాతాలోకి చారకుండా అంతర్గత మార్గంలో ఉన్న వాటిపై కూడా చర్యలు తీసుకొని న్యాయం చేయాలి రాష్ట్రంలో, పార్ట్ టైం ,కార్మికుల పై దృష్టి పెట్టండి న్యాయం చెయ్యి0డి, కార్మికులకు మరియు శానిటేషన్ డ్రైవర్లకు కార్మికుల సమస్యలు చెత్తకుప్పలాగా పేర్కొనిపోయి ఉన్నాయని మీ ప్రభుత్వంలో కార్మికులకు న్యాయం జరిగేలా చూడండి , అంటూ ఇవి, మా ఆకలి ఆవేదన, దయచేసి అర్థం చేసుకోండి గౌరవ మంత్రి.

పసుపులేటిని అభినందించిన తోట కృష్ణయ్య

విశాలాంధ్ర- వెంకటగిరి: విజయవాడలో రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు మరియు జనసేన పిఎసి సభ్యులు అయినటువంటి డాక్టర్ శ్రీ పసుపులేటి హరిప్రసాద్ రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భముగా ఆయనకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేయడమైనది ఈ సందర్భంగా ఆయన త్వర లో వెంకటగిరిలో పర్యటిస్తానని ఆయన తెలపడం అయినది హస్తకళలలో చేనేత కూడా ఒకటి ఉంది కాబట్టి ఆ పరిశ్రమ కూడా చాలా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేయడమైనది త్వరలోనే వెంకటగిరి కి వస్తానని పరిశీలిస్తామని ఆయన చెప్పడం చాలా సంతోషం అందుకే మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటున్నాను

వెన్నుపోటు దినం'ను విజయవంతం చేద్దాం

వైఎస్సార్ విద్యార్థి విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో తలపెట్టిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,విద్యార్థులకు ఇచ్చినటు వంటి హామీలు నెరవేర్చాలని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడాన్ని విద్యార్థి అందరికీ తెలిసేలా చేయాలని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ఉన్న పథకాలకు మంగళం పాడేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని,విద్యార్థిని,యువతను నిట్టనిలువునా మోసం చేసి అధికారాన్ని అనుభవిస్తున్న పాలకులపై ఒత్తిడి తెచ్చి విద్యార్థులకు హామీలు ఇచ్చినటువంటి సంక్షేమ పథకాలు అమలు చేసేలా ప్రతి ఒక్క వైయస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థులు,యువత రోడ్డుపైకి రావాలని వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.బి.ఓబుల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈనెల 4వ తేదీన జరిగే వెన్నుపోటు దినం నిరసనకు పెద్ద ఎత్తున విద్యార్థి లోకం తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.నయవంచనకు పాల్పడిన కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా నిరసన గళం విప్పాలని ఓబుల్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.బి.ఓబుల్ రెడ్డి,చంద్రగిరి నియోజకవర్గం వైఎస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి,వివిధ మండలం అధ్యక్షులు వినోద్,రఫీ,హరినాథ్,సుదీర్ మరియు మోహన్ రెడ్డి, వెంకట్ నాయక్, శేషు, వెంకటేష్,రాజశేఖర్ రెడ్డి,ఓం ప్రకాష్ రెడ్డి, రెడ్డి నాయక్,చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి మెట్టు వద్ద ఇచ్చే దివ్యదర్శనం

టోకెన్ల జారీ కౌంటర్లు తాత్కాలికంగా మార్పు

విశాలాంధ్ర- శ్రీవారి దర్శనార్థం శ్రీవారి మెట్టువద్ద నుండి కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తులకు దివ్యదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లను తాత్కాలికంగా శ్రీవారి మెట్టు వద్ద నుండి అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్ కి మార్చాలని టిటిడి నిర్ణయించింది. ఈ మేరకు ఈ నూతన కౌంటర్లు శుక్రవారం సాయంత్రం నుండి అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లో అందుబాటులోకి రానున్నాయి.ఇదే అంశానికి సంబంధించి టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు మంగళవారం సాయంత్రం వర్చువల్ సమావేశం ద్వారా టిటిడి అధికారులతో సమీక్షించారు . సమావేశం లోని కొన్ని ముఖ్య అంశాలు:శ్రీవారి మెట్టు నుండి కాలినడకన వెళ్లే దివ్య దర్శనం భక్తులకు టోకెన్ల జారీ కోసం భూదేవి కాంప్లెక్స్లో తాత్కాలికంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు ఈ నెల 6వ తేదీ శుక్రవారం సాయంత్రం నుండి టోకెన్లుజారీ ప్రక్రియ టోకెన్ల లభ్యత మేరకు ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ప్రారంభం కానుంది.తమ ఆధార్ చూపించి దివ్యదర్శనం టోకెన్లు పొందిన భక్తులు శ్రీవారి మెట్టులోని 1200వ మెట్టు దగ్గర స్కాన్ చేసుకోవాలి.శనివారం శ్రీవారి దర్శనం నిమిత్తం శు క్రవారం సాయంత్రం దివ్య దర్శనం టోకెన్లు మంజూరు చేస్తారు.ఇదే సమయంలో మరోవక్క ఎస్ ఎస్ డి టోకెన్లను కూడా అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లో వాటి కొరకు నిర్దేశించిన కౌంటర్లలో అందిస్తారు.భక్తుల రద్దీ నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా టిటిడి విజిలెన్స్ మరియు సెక్యూరిటీ, జిల్లా పోలీసులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద టోకెన్ల జారీ ప్రక్రియ సజావుగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించడానికి అధికారుల బృందాన్ని నియమించి, టోకెన్ కౌంటర్ల దగ్గర ఇబ్బంది లేని వాతావరణం ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.శ్రీవారి మెట్టు వద్ద నుండి అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్దకు టోకెన్ కౌంటర్ల తాత్కాలిక మార్పు అంశంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు . భక్తుల సౌకర్యార్థం పటిష్ట క్యూలైన్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . భక్తులకు అందించే అన్నప్రసాదాలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయా విభాగాధిపతులను సూచించారు. శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, తిరుపతి జేఈవో వి. వీరబ్రహ్మం, టీటీడీ ఇన్‌చార్జి సీవీఅండ్ఎస్వో మరియు తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, సీఈ టి.వి. సత్యనారాయణ, ఎస్ఈలు మనోహరం, వెంకటేశ్వర్లు, జీఎం(ట్రాన్స్‌పోర్ట్) శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు లోకనాథం, సెల్వం, గోవింద రాజన్, సోమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-కోట: మండల కేంద్రంలోని శ్యామసుందరపురంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి,హైమావతమ్మ దంపతుల ఆర్థిక సౌజన్యంతో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.కళ్యాణ మహోత్సవాన్ని తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు,అరసినరేష్ శర్మలు శ్రీ వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు.పూజాకర్తలుగా వడ్లగుంట శ్రీనివాసులు,సుజిత,గోష్ఠ కోటేశ్వ రరావు,లలిత దంపతులు వ్యవహరించారు.విద్వాన్ వరద వేంకట సుబ్రహ్మణ్య వినోద్ బృందం చే భక్తి గీతాలాపనలు,లేబారు సాయి బృందంచే నాదస్వర కచేరి భక్తులను అలరించాయి. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంగళత్తూరు శరవణ,రాధ దంపతులు,కొడవలూరు మురళీధర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాడే ను పురస్కరించుకొని ర్యాలీ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం పంచాయతీ కేంద్రంలో మంగళవారం ఆశాడేను పురస్కరించుకుని మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీని నిర్వహించడం జరిగినది.అలాగే అన్ని నేషనల్ ప్రోగ్రాములు గురించి వివరించారు. ఆశా వర్కర్లు ప్రతి గర్భవతి బాలింతలకు కిల్కారి సేవలు అందించాలని కాలానుగుణంగా వచ్చే వ్యాధులు గురించి,అవి రాకుండా తీసుకోవాలసిన జాగ్రత్తల గురించి, డాక్టర్ అరుణ్ కుమార్ వివరించడం జరిగినది,హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ మాట్లాడుతూ ఇప్పుడున్న సీజన్ ను బట్టి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అతిసారా వ్యాధి నిర్మలనకు పరిసరాల పరిశుభ్రత పాటించుకోవాలని, ప్రతి గర్భవతి ప్రతిరోజు పండు తినాలని,అమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హౌస్ సర్జన్ శ్రీదేవి సిహెచ్ఓఎస్ మరియు ఏఎన్ఎంఎస్,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-పుంగనూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లీలా మాధవి మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి మండల ఎంపిపి భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించి మండలంలో జరిగే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి సమావేశంలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలకు వివరించాలని అధికారులను కోరడం జరిగింది అధికారులు శాఖల వారిగా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమావేశంలో వివరించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యల వలన ప్రజలకు త్రాగునీరు ఇవ్వలేకపోతున్నామని అలాగే నిత్యము వచ్చే విద్యుత్ సమస్యల వలన గ్రామాల్లో విద్యుత్ సరఫరా చేయలేకపోతున్నామని విద్యుత్ ఏఈని సర్పంచ్లు ఎంపీటీసీలు నిలుదేయడం జరిగింది దీనిపై స్పందించిన ఏ.ఈ సమస్యలున్న మాట వాస్తవమేనని వీటిని అన్నిటిని వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు చివరగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాల్లో మౌలిక వసతులకు ఎలాంటి లోటు ఉండేది కాదని నిత్యము నీరు సరఫరా పారిశుద్ధ పనులు విద్యుత్ దీపాలు ఎప్పటికప్పుడు ఎరువులు మందులు విత్తనాలు సరఫరా జరిగే వి అన్నారు కూటం ప్రభుత్వం వచ్చినప్పుడు నుండి గ్రామాల్లో మౌలిక వసతులు ప్రజలుకు అందుబాటులో లేకుండా పోయినాయి అన్నారు మండలాధికారులు గ్రామాల్లో మౌలిక వసతులు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నాం అన్నారు అవసరం అయితే మండల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే ఎంపీ నిధులు సైతం ఇవ్వడానికి మా నాయకులు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు ప్రజల సంక్షేమమే వైయస్సార్ పార్టీ లక్ష్యం అన్నారు ప్రజా ప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు తీసుకురమ్మ సరోజమ్మ కోఆప్షన్ సభ్యులు బావ జాన్ ఎమ్మార్వో రాము పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణంలోని గమళ్ళపాళెం ప్రాంత మంతా పసుపు మయంగా మారింది. అక్కడ ఉన్న పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ జన్మదిన వేడుకలకు... నియోజక వర్గంలోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నుండి భారీగా తరలి వచ్చారు.ఒక్కో మండలం నుండి నాయకులు కేక్ లు తీసుకొచ్చారు. ఎమ్మెల్యేచే కట్ చేయించి అక్కడి వారందరికీ పంచి పెట్టారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త గంగా ప్రసాద్,పెంచలకోన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తానంకి నానాజీ తదితర ప్రముఖులు హాజరై ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నాయకులు, కార్యకర్తలు అభిమానులు..పూల కిరీటాలు పెట్టి.. పూలమాలలు వేసి హ్యాపీ బర్తడే చెప్పారు. ఇక పోలీసు అధికారులు, పోలీసులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కూడా కార్యాలయానికి చేరుకుని బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నోటు పుస్తకాలు, ఇతర విద్యాసామగ్రి తీసుకొచ్చి కార్యాలయంలో అందజేశారు.పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పిన వారందరికి ఎమ్మెల్యే సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు శీలం కిరణ్ కుమార్,బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు,రహీమ్, పిల్లెల శ్రీనివాసులు, మట్టం శ్రావణి రెడ్డి, గుండాల లీలావతి, అన్నీ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జన్మ దినం సందర్భంగా గూడూరు పట్టణంలో అన్నదానాలు , రక్తదానం కార్యక్రమాలు నిర్వహించారు.

ఆర్యవైశ్యులు ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు , సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్యులు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ ప్రెసిడెంట్ సోమిశెట్టి చెంచు రామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేరళ వాయిద్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని ఆర్యవైశ్యులు ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి అందరికీ అందించారు అనంతరం పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నా గెలుపుకు ఆర్యవైశ్యులు ఎంతో సహకారం అందించారని వారి రుణం తీర్చుకోలేనిది అని అన్నారు ఆర్యవైశ్య నాయకులు చెంచురామయ్యకి త్వరలో మంచి పదవి వస్తుందని ఆర్యవైశ్యులకు ఎప్పుడు ఏ ఇబ్బంది కలిగిన వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు నాయకులు సోమిశెట్టి చెంచురామయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం పాశం సునీల్ కుమార్ రాజకీయాల్లోకి వచ్చారని మున్సిపల్ చైర్మన్గా ఎమ్మెల్యేగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు ఇంకా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత పదవులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో సోమిశెట్టి సాయికుమార్ ,వెంకటసుబ్బయ్య,ఎస్ ఎల్ ఎన్ బాబు ,కోట రామారావు సురేష్ ,కొండ భాస్కర్ ,బయ్యా మోహన్ రావు ,గిరిబాబు ,తదితరులు పాల్గొన్నారు .

ఫారెస్ట్ పాలనాదక్షుడుగా పర్యావరణ పరిరక్షణలో "వివేక్"

వన్య ప్రాణులకు తాగునీటి సౌకర్యం కల్పన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జీవ మనుగడతో ముడిపడి ఉన్న అటవీ శాఖకు జిల్లా అధికారిగా "వివేక్" తనదైన శైలిలో ఫారెస్ట్ పాలనా దక్షితుడిగా ముద్ర వేశారు.తమిళనాడు రాష్ట్రంలో పుట్టి ఇండియన్ సివిల్ సర్వీసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇండియన్ రెవెన్యూ సర్వీసులో శిక్షణలో ఉండి అదృష్టం పరిశీలించు కోవ టానికి ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో ర్యాంకు సాధించిన వివేక్ అటవీశాఖ అధికారిక పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టడం ఎంతో అభినందనీయం. సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుపతి అటవీ శాఖ నిర్వహణలో పలు పాలనా పరమైన సంస్కరణలు తీసుకువచ్చారు. కార్యాలయంలోని పాలనా లావా దేవీలు అన్ని డిజిటలైజేషన్ చేశారు.తిరుపతి జిల్లా పరిధిలో దీర్ఘ కాలికంగా నెలకొని ఉన్న పలు జటిలమైన సమస్యలను ఉన్నతాధి కారుల సహాయ సహకారాలతో పరిష్కరించ గలిగారు.అటవీ శాఖ పరిధిలో ఉన్న పర్యాటక ప్రదేశాల రూపు రేఖలు మార్చి వేయ టానికి కృషి చేశారు.తిరుపతి అటవీ శాఖ పరిపాలన పూర్తిగా ఒక నిర్ణీత మార్గంలోకి తీసుకురావటానికి చేసిన ప్రయత్నాలను సఫలీ కృతం చేయగలిగారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్క రించుకొని తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ తో జరిపిన ముఖాముఖి పచ్చదనం మన పర్యావరణానికి వెన్ను ముకలాం టిది.దీనికోసం జిల్లా అటవీ శాఖాధికారిగా తిరుపతి జిల్లా బాధ్య తలు తీసుకున్న ప్రారం భం రోజే పర్యావరణ రక్షణలో భాగంగా పది వేల మొక్కలను నాటించినట్లు తెలిపారు. శ్రీవెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంతనున్న దివ్య నర్సరీ నందు ప్రతిరోజు వాకింగ్ చేసే వారితో వారి పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నటచి ఆనవాయితీని తీసుకొచ్చినట్లు వివరించారు. అడవిలోని వన్యమృగాలు ఎందుకు ప్రజాక్షేత్రంలోకి వస్తు న్నాయో అలాంటి కార ణాలను గుర్తించి వాటిని నిలుపుదల చేయటానికి చర్యలు తీసుకున్నా మన్నారు. తుడా,ఢ్బమా సంస్థల సహాయ సహ కారాలతో వన్యమృగాల ప్రాణులకు దప్పిక తీర్చుడానికి అడవులలో తాగునీటి సౌకర్యం కల్పించామని చెప్పారు. మరింత పచ్చదనాన్ని పెంచడంలో భాగంగా జిల్లాలో మొత్తం ఆరు లక్షల పైగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. పాలన పరంగా జరిగే లావాదేవీలన్నీ డిజిటలైజేషన్ చేసి నిక్షిప్తం చేసే ప్రక్రియకు బీజం వేయగలిగానన్నారు.లావాదేవీలను డిజిటలైజషన్ చేయటం వలన భవిష్యత్తులో పరిశీలించుకోవటానికి ఎంతో అనువుగా ఉంటుందని వివరించారు.దీర్ఘకాలికంగా కృష్ణవేసి ఉన్న వెంకటగిరి, పుత్తూరు,సత్యవేదు తదితర ప్రాంతాలలో ని భూ ఆక్రమణ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు,జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్,గూడూరు

ఆర్డీవో, తదితర ఉన్నత అధికారుల సహాయ సహకారంతో 144 సెక్షన్ అమలు చసి పరిష్కరించినట్లు తెలియజేశారు.అటవీ శాఖ పరిధిలో ఉన్న ఉబ్బలమడగు,మామండూరు, తలకోన,పాపవినాసం ఆర్‌ఏ వాటర్ ఫాల్స్ మూలకోన వంటి పర్యాటక ప్రదేశాలను ఆధునికరించి రూపురేఖలు మార్చినట్లు చెప్పారు.ఉబ్బలమడుగు వాటర్ ఫాల్స్ ఎంతో అరుదైనదని అక్కడి నీరు బులుగు రంగులో పర్యావరణ ప్రేమికులకు అమితానందం కలిగిస్తుందని తెలిపారు ఉబ్బలమడుగు వద్ద ప్లాస్టిక్ రహిత చర్యలు చేపట్టామన్నారు.వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన మామండూరు జలాశయం వద్ద 30 లక్షల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపట్టామని వివరించారు.నూతనంగా సఫారీలు ఏర్పాటు చేసి సుందరీకరించినట్లు తెలిపారు.అపర్యాటక ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేశామని చెప్పారు. పర్యాటకులకు అందించే టికెట్లను డిజిటలైజేషన్ చేశమన్నారు.ఏనుగుల గుంపు నుంచి పంట పొలాలను రైతులను పరిరక్షించడానికి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా తిరుపతిలో ఎలిఫెంట్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలువురు ఉన్నతాధికారులు నుంచి అభినందనలు పొందారు.30కి పైగా వివిధ శాఖల సమన్వయంతో తానే ఛైర్మెన్ గా వ్యవహరిస్తూ ప్రతిరోజు సమీక్ష చేస్తూ ఏనుగులపై పూర్తిగా సమాచారం సేకరించి విజయం సాధించగలిగారు ఏనుగుల వలన నష్టమైన పంటకు ఎప్పటికప్పుడు అంట నష్టపరిహారాన్ని ఇప్పించడంలో కృత కృత్యుడయ్యాడు.టీటీడీ సహకారంతో వనం మనం ద్వారా దివ్యారామం చుట్టుపక్కల వేలాది మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఎర్రచందనం స్మగ్లింగ్ పైన ఉక్కు పాదం మోపుతూ సోలార్ ద్వారా పనిచేసే సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని ఎక్కడ సీసీ కెమెరాలు ధ్వంసం అయితే అక్కడ నుంచే కూలింగ్ మొదలుపెట్టి పలువురిని పట్టుకొని జైలుకు పంపామని చెప్పారు. మనం చేసే పని మనకు గుర్తింపునిస్తుందని అది మంచిదిగా ఉంటే మంచిగా మనల్ని సమాజానికి తెలుపుతుందని తెలియజేశారు.మన జీవనానికి భరోసా కల్పించే పర్యావరణాన్ని పచ్చదనంతో కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరూ ఇంటికొక చెట్టు నాటితే ఊరంతా వనం అవుతుందని చెప్పారు.పచ్చని చెట్లు ప్రగతికి మెట్లుగా భావించాల్సిన అవసరాన్ని వివరించారు.

దివిటీలు పట్టే వారికి న్యాయం చేయండి-జనమాల గురవయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో దివిటీలు పట్టే సేవకులకు న్యాయం చేయాలని సీపీఐ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. 2014 నుంచి ముక్కంటి ఆలయంలో దివిటీలు, సూరిటీలు మోస్తూ సేవ చేస్తున్న వారికి అన్యాయం చేయడం దారుణమన్నారు. దేవదాయశాఖ కమిషనరు, న్యాయస్థానం వారు ఈ సేవకులకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చినా ఆలయ అధికారులు వీరికి జీతాలు ఇవ్వక పోవడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని జనమాల గురవయ్య అభిప్రాయపడ్డారు. అధికారులు ఇకనైనా స్పందించి ఈ సేవకులకు న్యాయం చేయాలన్నారు.

ఈద్గా మైదానంలో బక్రీద్ ప్రత్యేక ఏర్పాట్లు

విశాలాంధ్ర-పుంగనూరు: ఈనెల ఏడో తేదీన జరుగు బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఈదుగా మైదానం ను అంజుమన్ కమిటీ సెక్రటరీ ఇబ్రహీం సభ్యులు జాఫర్ పుంగునూరు అర్బన్ సీఐ సుబ్బరాయుడుతో కలిసి మంగళ వారం రోజున సందర్శించడం జరిగింది మైదానంలో బక్రీద్ పండగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. నీటి సరఫరా అలాగే వాహనాల ఏర్పాటుకు ప్రత్యేక స్థలం గుర్తింపు ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల చేత ప్రత్యేక పారిశుద్ధ పనులు చేపట్టారు. పట్టణం, మండల పరిధిలోని ముస్లిం సోదరులంతా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ప్రశాంతంగా ప్రతి ఒక్కరూ నమాజు చదువుకోవాలని కోరారు.

ఎస్సీ సెల్ అధ్యక్షులుగా శేషాద్రి

విశాలాంధ్ర-రేణిగుంట: తెదేపా రేణిగుంట మండలం ఎస్సీ సెల్ అధ్య క్షుడిగా పిల్ల పాలెం శేషాద్రిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీ మండల పట్టణ కమిటీ సమావేశాలలో పిల్లపాలెం శేషాద్రిని ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శేషాద్రి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారులో మిట్టకండ్రిగ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామలింగాపురం గ్రామానికి చెందిన రామచంద్రయ్య (59) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మిట్టకండ్రిగ పెట్రోలు బంకు వద్ద ఇతనిని పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు ఢీకొంది. గాయపడిన రామచంద్రయ్యను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

జనసేనచే ప్రమాద బీమా అందజేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రమాదంలో మరణించిన జనసేన పారట్ క్రియాశీల సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5లక్షల వంతున ఆ పార్టీ శాసన మండలి సభ్యులు నాగబాబు సోమవారం మంగళగిరిలో అందజేశారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలుకు చెందిన శ్రీనివాసులు, ఏర్పేడు మండలానికి చెందిన రాజేష్ ఇద్దరూ జనసేన క్రియాశీల సభ్యులుగా ఉండేవారు. వీరు ప్రమాదవశాత్తు మరణించారు. దీంతో జనసేన పార్టీ శాసనమండలి సభ్యులు నాగబాబు బాధితుల కుటుంబ సభ్యులకు బీమా అందించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, శ్రీకాళహస్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు దండి రాఘవయ్య, ఏర్పేడు మండలం జనసేన నాయకులు చంద్ర పాల్గొన్నారు.

బంగారమ్మ జాతర ప్రారంభం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా పట్టణ శివారులోని బంగారమ్మ కాలనీలో వెలసిన బంగారమ్మ ఆలయంలో మంగళవారం జాతర ప్రారంభమైంది. ఈ జాతర మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజున గెరిగి ఉత్సవం జరిగింది. మొదట బంగారమ్మ అమ్మవారిని విశేషంగా అలంకరించి వివిధ రకాల అభిషేకాలు, పూజలు నిర్వహించారు.గెరిగెను పురవీధుల్లో ఊరేగించారు. జాతరను పురస్కరించుకుని భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

వెన్నుపోటు దినం జయప్రదం చేద్దాం : నేదురు మల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి :ఈనెల 4న వైసీపీ ఆధ్వర్యంలో జరిగే వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయాలని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. స్థానిక నేదురుమల్లి నివాసంలోని ఎన్ జే ఆర్ భవన్ లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు టిడిపి జనసేన నాయకులు వెన్నుపోటు పొడిచారని, అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేద న్నారు. మోసపూరిత వాగ్దానాలతో ఆర్భాటం తో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేసినందుకే వైఎస్ఆర్సిపి వెన్నుపోటు దినమును నిర్వహిస్తుందని తెలియజేశారు.తను అధికారంలోకొస్తే సంపద సృష్టించి హామీలను నెరవేరుస్తానని ఒకాయన, హామీలు నెరవేర్చకపోతే కాలర్ పట్టుకున్న ఓ యువ నేత, ప్రశ్నించేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్న మరోకూటమి నాయకుడు హామీలు నెరవేర్చకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కూటమి నాయకులకు వైఎస్ఆర్సిపి కి వచ్చిన 11 సీట్లు కనబడుతున్నాయని 40 శాతం ఓట్లు కనిపించడం లేదని విమర్శించారు. రాష్ట్రం ఆ నిధులు చెల్లించకపోతే రాష్ట్రానికి రావలసిన జీఎస్టీ నిధులతో చేసిన అప్పు తీరుస్తారని చెప్పారు పింఛన్ 4000 పెంచారని , వైఎస్ఆర్ సీపీకి మద్దతుగా నిలిచారన్న కారణంతో రెండు కాళ్లు లేని అర్హునికి పింఛన్ కోత పెట్టారని, ఇదే తరహాలో రాష్ట్రంలో వివిధ కారణాలతో ఎంతోమంది అర్హులకు కోత పెట్టారో తన వద్ద డేటా ఉందన్నారు.లి 40 ఏళ్లలో తొలిసారిగా కడపలో మహానాడు నిర్వహించామని గొప్పలు చెప్పుకుంటున్న టిడిపి నాయకులు వారికి ఓటేసిన ప్రజల గడప వద్దకు వెళ్లి తాము ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించగలరా అని ప్రశ్నించారుఇక బుధవారం నియోజకవర్గంలోని రాపూరులో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నామన్నారు. వెన్నుపోటు దినం శాంతియుత ర్యాలీగా కార్యక్రమం జరుగుతుందని ఈ మేరకు సంబంధిత అధికారులను అనుమతి కోరినట్లు వివరించారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు

వంటశాల యాజమాన్యం పద్ధతులపై శిక్షణ

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని పాఠశాలల వంట యాజమాన్యం వారికి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం మండల విద్యాశాఖ అధికారిణి ఆర్సి తిరుమలమ్మ అధ్యక్షత నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వంట యాజమాన్యం వారికి వంటను వండునప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో మండలంలోని అన్ని పాఠశాలలకు సంబందించిన వంట యాజమాన్యం వారు మరియు మండల విద్యాశాఖ సిబ్బంది సిఆర్పిలు ఏ.సుబ్రహ్మణ్యం టి.రంజిత్ కుమార్ బి.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర ను విజయవంతం చేద్దాం -ఆర్డిఓ భవాని పిలుపు

విశాలాంధ్ర-చౌడేపల్లి : అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని' యావత్ ప్రపంచం నేడు సమధికోత్సాహంతో వూరూరా ఉత్సవంలా జరుపుకొంటోందని,ఇది సంపూర్ణ ఆరోగ్యానికి నిజమైన స్ఫూర్తి అవుతుందని, పరిపూర్ణ మానవుడి ఆవిష్కారానికి నిజమైన మార్గమని,ఇది మహా రాజ మార్గం. మన మహద్భాగ్య యోగం.యోగ సాధన పురాతనమైనదే అయినా.. దీని అవసరం ఈ ఆధునిక కాలంలోనే ఎక్కువ! అభివృద్ధి, ఆధునికతలంటూ మనం ప్రకృతికి దూరమైపోతూ నానాటికీ మరింతగా దిగజారిపోతున్నామని, మనసుకు ప్రశాంతత లేదని,ఒంటికి వ్యాయామం లేదని. నేటి మనం ఎదుర్కొంటున్న సకల రుగ్మతలకూ ఇదే మూలమని. నేడు ఒంటికి వ్యాయామం ఎంత ముఖ్యమో మనసుకు శుద్ధీ అంతే ముఖ్యమని. ఏకకాలంలో ఈ రెంటినీ సాధించేందుకు 'యోగా'ను మించిన ఔషధం లేదని! ఆరోగ్యం అంటే మనందరం ఇదేదో శరీరానికి సంబంధించినదే అనుకుంటామని! కానీ నిజమైన ఆరోగ్యానికి మూలాలు మనసులో ఉంటాయని. మనసు నిర్మలంగా, నిశ్చలంగా ఉన్న చోట వ్యాధులకు ఆస్కారం చాలా తక్కువ. శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉంటేనే మనం 'సంపూర్ణ ఆరోగ్యం'తో ఉన్నట్టు. మనం రకరకాల వ్యాయామాలు చెయ్యొచ్చునని. పుష్టినిచ్చే ఆహారం తీసుకోవచ్చు.. మందులేసుకోవచ్చు. ఎన్ని చేసినా ఇవన్నీ కూడా శరీరాన్ని తప్పించి మన మనసును తాకలేవు. మనసును కూడా స్పృశించి.. శరీరాన్నీ, మనస్సునూ సమతౌల్యంలోకి తెచ్చే అమోఘ పనితనమని రెవిన్యూ డివిజన్ అధికారిణి భవాణి అన్నారు.జూన్ తొమ్మిది న బోయకొండ గంగమ్మ దేవస్థానం వద్ద ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా సుమారు వెయ్యి మందితో యోగా దినోత్సవం చేయుటకు ఏర్పాట్లు పరిశీలించారు.ఈ కార్యక్రమం లో మండలం పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలా మాధవి,తాహాశిల్దార్ హనుమంతు,ఏ.పి.యం సుబ్రమణ్యం,సి.సి.లు సుగుణ,రమేష్ లు,ఉపాధి హామీ ఏ.పి.ఓ చిన్న రెడ్డెమ్మ,టి.ఎ లు ధనుంజయ, మహేష్ లు పాల్గొన్నారు

చిన్నశేష వాహనంపై గోవిందరాజస్వామి చిద్విలాసం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం స్వామివారు దేవేరులతో కలసి చిన్నశేష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 7.00 గంటలకు వాహనసేవ వైభవంగా ప్రారంభమైంది. నాలుగు మాడ వీధుల్లో ఊరేగిన స్వామివారికి భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. వాహన సేవ ముందు భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు ఆకట్టుకున్నాయి. కైవల్య జ్ఞాన ప్రాప్తిలో కుండలినీశక్తి జాగృతం అత్యంత ఉత్కృష్టమైంది. ఈ కుండలినీశక్తి సాధారణంగా సర్ప రూపంలో ఉంటుంది. భగవంతునిలో ఐక్యం కావడానికి అవసరమైన కుండలినీశక్తి జాగృతాన్ని ప్రబోధించేదే చిన్నశేష వాహనం.చిన్నశేష వాహనం "వాసుకి" గాను భావించవచ్చును. శ్రీవైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం - శేషవాహనం ఈ శేషశేషి భావాన్ని సూచిస్తున్నది. చిన్నశేష వాహనాన్ని సందర్శించిన భక్తులకు కుండలినీ యోగసిద్ధి ఫలం లభిస్తుంది. కాగా సాయంత్రం 5.30 - 06.00 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవ జరగనుంది. రాత్రి 7.00 గంటల నుండి 9.00గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థ్యం ఉంది. 'సో హం' భావం కలిగిన భక్తులలో అహంభావం తొలగించి 'దాసోహం' అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని స్వామి వారు అధిరోహిస్తారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెదజీయంగార్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, ఏవీఎస్వో మోహన్ రెడ్డి, పలువురు అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

4న మాజీ మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

విశాలాంధ్ర-చౌడేపల్లి :పుంగనూరు నియోజకవర్గం పుంగనూరు లో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం పట్టణంలో పర్యటించనున్నారు.పార్టీ పిలుపు మేరకు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.ఈ మేరకు పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేశారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, చైర్మన్ అలీమ్‌బాషా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమైయ్యారు.

వైష్ణవి దేవికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- చౌడేపల్లి :మం డలంలోని పూదిపట్లలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో మంగళవారం ఉదయమే అమ్మవారికి అభయాంజనేయ స్వామికి నాగ భైరవ స్వామికి పంచా మృతాభిషేకం విశేషంగా జరిగింది. అనంతరం పుంగనూరు, మదనపల్లి, చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ అమ్మవారి దర్శనం చేసుకున్నారు ఉభయ దారులు బాలాజీ రావు అనసూ యమ్మలు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

కారు ఢీకొని జెసిబి డ్రైవర్ సతీష్ మృతి

విశాలాంధ్ర - చంద్రగిరి: పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి చంద్రగిరి బైపాస్ రహదారిలో గల భారత్ పెట్రోల్ బంకు సమీపంలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో జెసిబి డ్రైవర్ సతీష్ (16) రక్త గాయాలై మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. జెసిబి డ్రైవర్ గా పనిచేస్తున్న సతీష్ మంగళవారం ఉదయం తన సొంత పనులు ముగించుకుని ఐతేపల్లె నుండి ద్విచక్ర వాహనంలో ఇందిరమ్మ కాలనీకి బయలుదేరి వస్తుండగా చంద్రగిరి లోని జాతీయ రహదారికి పక్కన గల సర్వీస్ రోడ్డులో భారత్ పెట్రోల్ బంకులో పెట్రోల్ నింపుకొని అతివేగంగా సర్వీసు రోడ్డులోకి వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో సతీష్ కు తీవ్ర రక్త గాయాలయ్యాయి. స్థానికులు సతీష్ ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా రుయా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెద్దిరెడ్డిని కలిసిన వైసీపీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ గా ఎన్నికైన హేమంత్ రెడ్డి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి దుశ్శాలువతో హేమంత్ రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగం కీలకం అని, గ్రామస్థాయి నుండి యువజన విభాగాన్ని పటిష్టం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా హేమంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్‌గా అవకాశం కల్పించిన పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి, మిథున్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని, పదవి రావటానికి సహకరించిన జిల్లాలోని నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పెద్దిరెడ్డిని కలిసిన వారిలో యువజన విభాగం నాయకులు జ్ఞానేంద్ర రెడ్డి, జంపాల రాజేష్,లోక,శరత్ రెడ్డి, దిలీప్ కుమార్, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డు మృతి

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : మండలంలోని ఆలత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీనిధి రాజా అట్టల కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి సిఐ తిమ్మయ్య, ఎస్సై విశ్వనాథ్ నాయుడు లు శ్రీనిధి రాజా అట్టలు పరిశ్రమ వద్దకు వెళ్లారు పరిస్థితులను తెలుసుకున్న అనంతరం వారు అందించిన వివరాల మేరకు సమాచారం ఆలత్తూరు గ్రామానికి చెందిన పసల సాంబయ్య 45 రెండు వారాల క్రితమే పరిశ్రమలు సెక్యూరిటీ గార్డుగా విధులకు వెళ్లారు. సోమవారం విధులు ముగించుకుని గదిలో విశ్రాంతి తీసుకుని తీసుకుంటున్న సమయంలో మూర్ఛ వ్యాధి బాధపడుతుండగా తోటి సహాయకులు స్థానికులు శ్రీకాళహస్తి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు దీంతో బంధువులు ఫిర్యాదుతో ఎస్ఐ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచనామా జరిగించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు,దళితులు మృతను కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని పరిశ్రమ వద్ద మృతదేహంతో న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు దీంతో సీఐ తిమ్మయ్య, ఎస్సై విశ్వనాథ్ నాయుడు పరిశ్రమతో చర్చలు జరిపి దళితులు ఓదార్చి న్యాయం చేకూర్చే విధంగా పరిశ్రమ యాజమాన్యంతో వెల్లడించారు మృతుడికి భార్య బిడ్డలు ఉన్నారు. దీంతో వారికి న్యాయం చేయాలని కోరారు.

సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన షార్ డైరెక్టర్

విపత్తుల సమాచారం అందించడం పై ఒప్పందం

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : ఇస్రో సహకారం తో ఆర్ టి జి ఎస్ అద్వర్యం లో అవేర్ ప్లాట్ ఫామ్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంది,స్పేస్ టెక్నాలజీని వాడుకోవడం తో పాటు వ్యవసాయ ,వాతావరణ, విపత్తుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక వంటి 42 కు పైగా అప్లికేషన్లలో ఇస్రో తో కలిసి పనిచేయడం కోసం ఇస్రో ఆర్ టి జి ఎస్ మధ్య సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు సమక్షంలో ఒప్పందం కుదిరింది, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, ఆర్ టి జి ఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ సంతకాలు చేశారు, విపత్తుల నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించడం కోసం ఈ ఒప్పందం దోహదపడుతుంది, ఉపగ్రహాలు, డ్రోన్లు, 10టి పరికరాలు, సెన్సార్లు, మొబైల్ ఫోన్లకు ఫీడ్, సీసీటీవీ, తదితర వనరుల నుండి డేటాను సేకరించి ప్రజలకు వాట్సాప్ ద్వారా తక్షణమే హెచ్చరికలు అందించి అలెర్ట్ చేయడం ముఖ్య ఉద్దేశం డిడి గోపికృష్ణ తదితరులు సీఎంను కలిశారు.

వెన్నుపోటు దినంని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర – చౌడేపల్లి : వైఎస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రివర్యులు ,శాసన సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో జూన్ 4 వ తేదీ జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటీసి దామోదర్ రాజు పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ మరియు 133 హామీలతో ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 ఎన్నికల్లో చూపెట్టి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ

నెరవేర్చకపోగా ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న వైనాన్నీ ఎండకడుతూ చౌడేపల్లి లో జరుగు వెన్నుపోటు దినం కార్యక్ర మంలో మండల యువత,దగాపడ్డ కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్ ఆర్సీపీ నాయకులు పిలుపునిచ్చారు.

చంద్రబాబూ హామీలు మాట ఏమిటి..?

- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోంది.
వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తల రక్తం తాగుతున్నారు
మాఫియాలతో ప్రజలకు నరకం చూపిస్తున్నారు
- వెన్నుపోటు దినం సమాయత్తం సభలో నేతల వెల్లడి

విశాలాంధ్ర – చంద్రగిరి: ఎన్నికలకు ముందు మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి చంద్రబాబు..? ఎప్పుడు అమలు చేస్తారు? మీరు అధికారంలోకి రావడానికి నోటికి వచ్చిన అబద్ధాలన్నీ చెప్పారు ఇప్పుడు అమలు చేయమని అడిగితే గల్లా పెట్టెలో డబ్బులు లేవు అంటున్నారు. నీ పదవి కోసం ఎంత మందిని వెన్నుపోటు పొడుస్తావు. నువ్వు చేసిన మోసం నయవంచనను ప్రజలకు చెప్పాలనే జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంను నిర్వహించదలిచాం. చంద్రగిరి నియోజక వర్గ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో జరిగే ఆ నిరసనలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అంటూ ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రగిరిలోని వైఎస్ఎంఆర్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి భూమనతో పాటు చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు చావా రాజశేఖర్‌రెడ్డిలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ముందుగా చావా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు అవుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగం చంద్రగిరి నుంచే ప్రారంభమైనట్టుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసం చంద్రగిరి నుంచే మొదలు పెట్టారన్నారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన రోజు నుంచే విధ్వంసం సృష్టించారన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు సంక్షేమం దూరమై సమస్యలు దగ్గర అవుతున్నాయని విమర్శించారు. అనంతరం భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఇచ్చిన ఆదేశాలు మేరకు రేపు జరిగే వెన్నుపోటుదినంను ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి విజయవంతం చేయాలన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ క్యాడర్ ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు. ఈ సమావేశంకు వచ్చిన ప్రతి ఒక్కరు ఇద్దరు వ్యక్తులను తీసుకువస్తే చంద్రగిరిలో జరిగే వెన్నుపోటుదినం నిరసన అదరహో అనిపిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం అందకుండా అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. మీడియా సంస్థలను తమ చేతుల్లో పెట్టుకుని నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోతే ఆ పార్టీ కార్యకర్తలు బయటకు రావడానికి మూడు ఏళ్లు పట్టిందని, వైఎస్ఆర్‌సీపీకి అధికారం పోయిన రెండు నెలల్లో కార్యకర్తలు, నాయకులు రోడ్లపైకి వచ్చారన్నారు. దానికి కారణం పోరాట పటిమతో ముందుకు నడుస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై వున్న నమ్మకం, కార్యకర్తల గుండె ధైర్యమేనన్నారు. ప్రజలను నిలువునా మోసం చేసి నయవంచనకు గురిచేసిన కూటమి ప్రభుత్వాన్ని కూలదోసేంత వరకు పోరాటం చేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది కలిగినా వదిలిపెట్టేది లేదన్నారు. వెన్నుపోటుదినం ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందినది మాత్రమే కాదని, 5కోట్ల మంది ప్రజల గొంతుకగా వినిపిస్తోందన్నారు. చంద్రగిరి కేంద్రంగా జరిగే ఈ నిరసన రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా విజయవంతం కావాలని, ఆ రకంగా చేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరిలో మాఫియా రాజ్యమేలుతోంది.కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై లోతుగా పరిశీలిస్తే ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడమే కాదు.. మాఫియాను పెంచి పోషిస్తూ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆరోపించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు చొప్పున ప్రతి నెలా నిరుద్యోగ యువతకు ఇస్తామని యువగళం పాదయాత్రకు వచ్చిన అప్పటి మాజీ మంత్రి నారా లోకేష్ మాట ఇచ్చారన్నారు. ఎంత మందికి ఇచ్చారు? ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. ఉచిత బస్సు తుస్సు మనిపించారని ఒక్కొక్కసారి ఒక్కో మంత్రి మీడియా ముందుకు వచ్చి ఉగాది నుంచి ఇస్తాం దీపావళికి అమలు చేస్తాం సంక్రాంతి నుంచి అమలు చేస్తాం అని ఉత్తుత్తి మాటలు చెబుతున్నారని, పండుగలు అయితే పోతూనే వున్నాయి కానీ ఉచిత బస్సు మాత్రం రాలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో పాఠశాలలను కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేస్తే ప్రస్తుతం నిర్వీర్యం చేశారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే నాని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని, మట్టి మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, మైనింగ్ మాఫియా, భూ మాఫియాలను పెంచి పోషిస్తూ పల్లెల్లో భయానక వాతావరణం కల్పించారన్నారు. గత ప్రభుత్వంలో తుడా నిధులతో ప్రారంభమైన అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేసుకోవడమే తప్ప కూటమి ప్రభుత్వంలో ఒక్క రూపాయి అయినా తెచ్చి చంద్రగిరిని అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. ఈ రకంగా అన్ని వర్గాల ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై వెన్నుపోటు దినంను విజయవంతం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ ముఖ్యనేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ పార్టీ నేతలు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా హాషిం హుస్సేని బాబా గంధమహోత్సవం

విశాలాంధ్ర – గూడూరు: గూడూరు పట్టణంలో వెలసి ఉన్నటువంటి హజరత్ సయ్యద్ హాషిమ్ హుసైని రహమతుల్లా అలై వారి గంధ మహోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో మత గురువుల ప్రార్ధనలతో ఫకీర్ల జరబు విన్యాసాలతో విద్యుత్ దీప, పూల అలంకరణలతో భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు ముందుగా హజరత్ సయ్యద్ హాషిం హుస్సేనీ వారి గంథము దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ ఇంటి నుండి ప్రార్థనల అనంతరం గంధాన్ని ఊరేగింపుగా దర్గా వద్దకు చేర్చి మత గురువుల పీఠాధిపతుల ప్రత్యేక ప్రార్ధనలు దువా అనంతరం హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేని బాబా వారి సమాధికి గంధ లేపనం జరిపారు అనంతరం దర్గా ఆవరణములో షేక్ తాహిర్ ఆధ్వర్యంలో దర్గా కమిటీ పర్యవేక్షణలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో హజ్రత్ వారి గంధమహోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నామని ఈ గంధ మహోత్సవానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు విచ్చేస్తూ ఉంటారని ఈ ఏడాది కూడా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బాబా వారిని దర్శించుకున్నారని ఈ సందర్భంగా ఈ గ్రంథ మహోత్సవాన్ని నిర్వహించే కార్యక్రమంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అదేవిధంగా దర్గా ముస్లిం కమిటీ సభ్యులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు దర్గా ప్రధాన ముజావర్ మత గురువు మగ్దూమ్ అలీషా మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో కులమతాలకతీతంగా నిర్వహించే గంధ మహోత్సవంలో విచ్చేసిన చెన్నై, తిరుపతి, నెల్లూరు, గూడూరు మత గురువులకు నందవరం నుండి విచ్చేసిన ఫకీర్ల బృందానికి దర్గా గంధ మహోత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆ హజరత్ వారి ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అందరూ బాగుండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో దర్గా అధ్యక్షులు రియాజ్ అహ్మద్ గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ దర్గా కమిటీ సభ్యులు షిరాజ్ అహ్మద్, షాన్వాజ్, ఇలియాజ్ అహ్మద్,ముజమ్మిల్, యస్దాని, సంధాని భాష, షబ్బీర్, సైదులు, గోల్డెన్ గౌస్, నయీమ్ మత గురువులు మగ్దూమ్ అలీషా, దిల్దార్ అలీషా భాసిత్, ఖమర్ అలీషా, రెహమాన్ అలీషా, మస్తాన్ ఖాదరి, సలీం చిష్టి, మజహర్ అలీషా, గౌస్ అలీషా ఫయాజ్, ఫర్మాన్ అలీషా దస్తగీర్, కరిముల్లా షా, షాజహాన్,బాబు, ఇస్మాయిల్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

జగన్ వెన్నుపోటు గురించి మాట్లాడటం హాస్యాస్పదం

-ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వెన్నుపోట్ల చరిత్ర చూసుకుంటే... అది మొదట జగన్ ఇంట్లోనే ఉందన్నారు. జగన్ తాత నుంచి తండ్రి, కుటుంబం, రాజకీయ జీవితం అంతా వెన్నుపోట్ల సాక్షిగా నిలుస్తుందన్నారు. మంగంపేట మైన్స్ హత్యల నుంచి పీవీ నరసింహారావు మీద చెప్పులు విసిరిన దాకా... చెల్లిని ఆస్తుల కోసం వదిలేసిన విధానం అందరికీ తెలుసన్నారు. జగన్ బాబాయి వివేకానందరెడ్డిని ఎవరు హత్య చేశారో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసునని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఇవన్నీ వెన్నుపోట్లు కావా అని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 70శాతం హామీలు నెరచేర్చిందన్నారు. పింఛన్లు, రోడ్లు, బీసీ కార్పొరేషన్‌లు, మత్స్యకారుల సేవా పథకాలు అమలు చేసిందన్నారు. సామాజిక న్యాయానికి గౌరవంగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం మీద జగన్ 'వెన్నుపోటు' అనడం విడ్డూరమన్నారు. ఓటుతో అధికారం పొందిన కూటమి ప్రభుత్వం...చెత్త పన్ను రద్దు చేసి, రైతులకు బకాయిలు చెల్లించందన్నారు. ప్రతి నెలా అర్హులకు ఉదయం 7 గంటలకే పెన్షన్ నేరుగా చేతిలోకి అందిస్తోందన్నారు. ఇది వెన్నుపోటు కాదని జగన్ గుర్తించాలన్నారు. ఇది తెలుగుదేశం పార్టీ నైతికత, విధేయత, హామీలకు కట్టుబాటుతో నడిచే ప్రజా పాలన అని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. వెన్నుపోటు డ్రామాలకు ప్రజలు తలవంచే రోజులు పోయాయన్నారు. ఈ రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదాన్ని వాడే ముందు... జగన్ ఇంటి చరిత్రే ఒక్కసారి చదవాలన్నారు. ప్రజలు ఆ డ్రామాలకు లోనవ్వరన్నారు. వైసీపీ చెత్త రాజకీయాలు ప్రజలు చూస్తున్నారని... ప్రతిసారి మోసం చేసినవారిని కాదని... వాగ్దానాలను నిలబెట్టినవారిని ఆశీర్వదిస్తారన్నారు. తెలుగుదేశం%ౌ% మాటలకోసం కాదు, పనికోసం గుర్తుండే పార్టీ అని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.